## కల్గడరాగము - 13 - వ మేళకర్త జన్యము - ఆదితాళం (త్రిశ్రగతి)

ప. పార్వతి నిను నే నెఱనమ్మితి శుక
పాణిబ్రోవు పరాకిక నేలే సుశీలే ॥పార్వ

అ. గీర్వాణవందితపద సారససంగీతలోలే
సుగుణజాలే జాలమేలే కామాక్షి ॥పార్వ

చ. భండ దైత్యఖండనాఖండల వినుతా మా
ర్తాండకోటితేజ నీరజాక్షి నిఖిలసాక్షి ॥పార్వ

చ. ఇందువదన కుందరదన
సింధురగమన మక
రందవాణి నీలమేఘ వేణి గీర్వాణి ॥పార్వ

చ. శ్యామకృష్ణసోదరి శివ శంకరి గౌరి గుణధామ
కామపీఠవాసిని శాంభవి మృడానీ ॥పార్వ

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/